24న భద్రాచలంలో వినాయక నిమజ్జనం

భక్తులు సహకరించాలి మున్సిపల్ చైర్మన్

మన తెలంగాణ/ఇల్లందు టౌన్: వినాయకచవితి పండుగను పురస్కరించుకోని పట్టణంలో ఏర్పాటుచేసిన మండపాలలోని వినాయక విగ్రహాల నిమజ్జనం ఈనెల 24వ తేదిన భద్రాచలంలో చేసేందుకు పురపాలకసంఘం నిర్ణయించినట్లు స్థానిక మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్‌మిత్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం పురపాలక కార్యాలయంలో కమీషనర్ సందీప్‌తో కలిసి ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రతి సంవత్సరం పదకొండు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధులను సత్యనారాయణపురంలోని కుంటలో నిమజ్జనం చేసుకునే విషయం అందరికి తెలిసిందేనన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రస్థుత సంవత్సరం వర్షాలు సమయానికి పడకపోవడంతో చుట్టుప్రక్కల వున్న కుంటలు, చెరువులలో నీరులేక ఎండిపోయయన్నారు. అటువంటి తరుణంలో వినాయక విగ్రహాలను భద్రాచలంలో నిమజ్జనం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విగ్రహాలను భక్తులు జేకేకాలనీ సింగరేణి గ్రౌండ్‌నకు తీసుకొస్తే అక్కడి నుండి లారీల ద్వారా తరలిస్తామన్నారు. అదేవిధంగా విగ్రహాలకు విడ్కోలు పలికేందుకు పురపాలక ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా విజయవంతం చేయడానికి భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు జాఫర్, సైదామియా, కొర్లపాటి కిరణ్ , నాయకులు దొడ్డ డానియల్, పర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

పేకాట స్థావరంపై ఎస్సై ప్రదీప్ దాడి

పేకాట రాయుళ్లు 7 గురు అరెస్ట్

మన తెలంగాణ/వేంసూరుః మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం వెంకటాపురం ఏడు గంటల ప్రాంతంలో గ్రామం ఊరు చివర ఒక ఇంట్లో రేగళ్ల కరుణాకర్ రెడ్డి, నరగాని సర్వేశ్వరరావు, గాదె రమేష్, ధీరిశాల వెంకటేశ్వరరావు, రేగళ్ల వెంకట రెడ్డి, మిద్దె సత్యనారాయణ, కేశవ రెడ్డి డబ్బులు పందెంగా పెట్టి లోన, బయట పేకాట ఆడుచున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై పల్లెల ప్రదీప్ వేంసూరు, సిబ్బంది వెళ్ళి రైడ్ చేయగా పేకాట ఆడుచు పట్టుబడ్డారు. పట్టుబడిన వారి వద్ద నుండి 52 పేక ముక్కలను, 7,600 రూపాయల నగదును,4 మోటారు సైకిలను,7 సెల్ ఫోన్ లను స్వాధీన పర్చుకొని 7 మంది మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు వర్షిత ఎంపిక

ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపులు

మన తెలంగాణ/చుంచుపల్లి:మండలంలోని రుద్రంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న పోతిరెడ్డి వర్షిత 39వ సబ్ జూనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్ 202627కు ఎంపికయ్యారు.సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా యూనివర్సిటీ స్పోర్ట్స్ క్యాంపస్‌లో ఈ పోటీలు జరగనున్నాయి.జాతీయ స్థాయి పోటీలకు వర్షిత ఎంపిక కావడం పట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ,పీఈటీ కవిత,సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నవీన్,కోచ్ పొన్నాల పృథ్వీరాజ్‌తో పాటు పాఠశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి వర్షిత కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండటంతో జాతీయ స్థాయి పోటీల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు ప్రయాణం,ఇతర ఖర్చులు భరించడం ఇబ్బందిగా మారిందని కుటుంబ సభ్యులు తెలిపారు.వర్షిత క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

భార్యతో మనస్పర్థలు.. వ్యక్తి మృతి

మన తెలంగాణ/దమ్మపేటః మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామానికి చెందిన గుంజా వెంకటేశ్వరావు (40) మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. భార్య గంగాభవానితో మనస్పర్థల కారణంగా వెంకటేశ్వరరావు రెండేళ్లుగా వేరుగా ఉంటున్నాడు. భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురైన ఆయన సోమవారం రాత్రి ఇంట్లో మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు.

హత్యాయత్నం కేసులో నలుగురు నిందితుల అరెస్టు

మన తెలంగాణ / కరకగూడెం: మారణా యుధాలతో విచక్షణారహితంగా ఓ వ్యక్తిపై దాడి చేసిన నలుగురు నిందితులను మంగళవారం పో లీసులు అరెస్టు చేశారు.ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, కరకగూడెం ఎస్ఐ పివిఎన్ రావు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామమైన అశ్వాపురం పాడుకు చెందిన వజ్జా భీమరాజుపై పాత కక్షల నేపథ్యంలో ఈనెల 19న కొవ్వాసి బాలకృష్ణ, కొవ్వాసి సంతోష్, పొడియం విజయ్, పోడియం మంగయ్య అనే నలుగురు వ్యక్తులు ముకుమ్మడిగా మారణాయుధాలతో దాడి చేసి పారిపోయారు. బాధితుడి భార్య గంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వారు వెల్లడించారు.

భూ రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్

రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

మన తెలంగాణ/భద్రాద్రి కొత్తగూడెం: పట్టా,అసైన్‌మెంట్, అటవీ భూముల హద్దులను రికార్డుల ఆధారంగా నిర్ధారించాలనీ జిల్లా కలెక్టర్ అన్నారు.మండలంలోని రామవరం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సుజాతనగర్, రామవరం,గరీబ్ పేట ట్రైజంక్షన్ వద్ద జరుగుతున్న సర్వే పనులను పరిశీలించి,సర్వే పురోగతి,భూ హద్దుల నిర్ధారణ,సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.రామవరం రెవెన్యూ పరిధిలో సుమారు 1,950 ఎకరాల భూమికి రీసర్వే నిర్వహించాల్సి ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఇప్పటికే గ్రామ సరిహద్దుల నిర్ధారణ చేపట్టడంతో పాటు అటవీ భూముల హద్దులను కూడా పరిశీలించినట్లు వారు తెలిపారు.సర్వే పరిధిలో సుమారు 146 ఎకరాల మేర అటవీ భూమి ఉన్నట్లు వివరించారు.సర్వే నంబర్లు 23, 30,31 తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు.సర్వే నంబర్ 20లో పట్టా,అసైన్‌మెంట్,అటవీ భూములు కలిసి ఉన్నందున ఆయా భూముల హద్దులను రికార్డుల ఆధారంగా స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. అటవీ భూముల హద్దులు ఇప్పటికే నిర్ధారితంగా ఉన్న ప్రాంతాల్లో అనవసర జాప్యం లేకుండా మిగిలిన రీసర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.సర్వే పరిధిలో పోడు సాగు చేస్తున్న భూములు ఉన్నాయని,అర్హులైన వారికి ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద హక్కులు కల్పించినట్లు అధికారులు వివరించారు.సుమారు 420 మందికి పైగా పట్టాదారులు ఉన్నారని,ఇందులో గిరిజనులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఉన్నట్లు తెలిపారు.రీసర్వే ద్వారా భూ హద్దులు స్పష్టమై, హక్కుదారులకు ప్రయోజనం కలిగేలా రికార్డులను పక్కాగా రూపొందించాలని కలెక్టర్ సూచించారు.మంగళవారం సమ్మక్క గద్దె సమీప ప్రాంతం నుంచి సుమారు 2.3 నుంచి 2.5 కిలోమీటర్ల మేర సరిహద్దు సర్వే నిర్వహించినట్లు అధికారులు వివరించారు.అక్కడ ఉన్న పాత సరిహద్దు రాళ్లు,మ్యాప్‌లు, రికార్డులను పరిశీలించి హద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు.రీసర్వే పనులను ప్రణాళికాబద్ధంగా,వేగవంతంగా చేపట్టి నెలన్నరలోగా మొత్తం ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ భూ హద్దులను స్పష్టంగా నిర్ధారించి, భూ రికార్డుల్లో ఎలాంటి అయోమయానికి తావులేకుండా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ పుల్లయ్య,సర్వేయర్ అశోక్, ఆర్ఐ గణపతి,లైసెన్సుడ్ సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది, అటవీశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో బంజారా కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన

- సానుకూలంగా స్పందించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

మన తెలంగాణ/భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా కేంద్ర ంలో బంజారాలకు బంజారా కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపా రు. సోమవారం రాత్రి బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) జిల్లా చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా,కొత్తగూడెం కార్పొరేషన్ మే యర్ మూడ్ గణేష్,కొత్తగూడెం మార్కెట్ కమిటీ చై ర్మన్ బానోత్ లాలొసింగ్‌లను కలిసి పలు సమస్యలపై విన్నవించగా ఎమ్మెల్యే జేఏసీ నాయకులతో సమావేశమయ్యారు.జిల్లా కేంద్రంలో ఇప్పటివరకు బంజారాలకు సంబంధించి శాశ్వత నిర్మాణాలు లేవ ని,వివిధ పనుల నిమిత్తం జిల్లా నలుమూలల నుం చి జిల్లా కేంద్రానికి వచ్చే బంజారాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేఏసీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గతంలో పలుమార్లు ఈ విషయమై ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులను కలిసి జిల్లా కేంద్రంలో బంజారా భవన్ ఏర్పాటు చేయవలసినదిగా విన్నవించినట్లు పేర్కొన్నారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కూనంనేని పెద్దమనస్సు చేసుకుని తక్షణమే బ ంజారా కమ్యూనిటీ భవన్ కోసం స్థలం కేటాయించడంతోపాటు కమ్యూనిటీ భవన్ నిర్మాణం కోసం నిధులు కేటాయించనున్నట్లు వివరించారు.జిల్లా కేంద్రమైన చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో ప్రభుత్వ స్థలం కేటాయిస్తున్నట్లు ప్రకటించారు .బంజారాలకు అన్నివిధాలుగా సహకరిస్తాం సాబీర్‌పాషా..సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పా షా మాట్లాడుతూ బంజారాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. బంజారాలు ఐక్యంగా ఉండి వారి హక్కుల సాధనకు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఏమ్మెల్యే చొరవతోనే బంజారా కమ్యూనిటీ భవన్ మూ డ్ గణేష్..మేయర్ మాట్లాడుతూ బంజారాలు అడిగిన వెంటనే ఎమ్మెల్యే కూనంనేని సానుకూలంగా స్పందించి బంజారా కమ్యూనిటీ భవన్ ఏర్పాటుకు సహకరించడం సంతోషంగా ఉందన్నారు. ఎ మ్మెల్యే కూనంనేని,సాబీర్‌పాషా, గణేష్‌లకు జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపా రు.బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేసిన వెంటనే సానుకూలంగా స్పందించడ మే కా కుండా సహృదయంతో వెంటనే బంజారా కమ్యూనిటీ భవన్ ఏర్పాటుకు స్థలం కేటాయించిన ఎ మ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సహకరించిన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె. సాబీర్‌పాషా,మేయర్ మూడ్ గణేష్,మార్కెట్ కమిటీ చై ర్మన్ బానోత్ లా లొసింగ్‌లకు జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై బంజారాలకు సం బంధించిన అన్ని రకాల కార్యక్రమాలు,సమావేశాలను బంజారా క మ్యూనిటీ భవన్‌లో ఏర్పాటు చేసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బంజా రా సంఘాల జేఏసీ సలహాదారులు రమేష్ రాథోడ్,బానోత్ రాములు,బానోత్ రవి,కున్సోత్ రాం చంద ర్,కున్సోత్ ప్రసాద్,బానోత్ మాన్‌సిం గ్,జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్.వి.వెంకటేశ్వర్లు,జేఏసీ జిల్లా నాయకులు ధరావత్ కాన్సీరా మ్,గుగులోత్ కేశవ్,గుగులోత్ భద్రు,గుగులోత్ చందర్,బానోత్ భరత్,ఏఎంసి డైరెక్టర్ సపావట్ రవి,సర్పంచ్ నూనావత్ హతీరాం,సర్పంచ్ అ జ్మీరా లైలా, బానోత్ రాందాస్,ధరావత్ మురళీ కృష్ణ,మాళోత్ శంకర్,భూక్య మోహన్,సపావట్ బాలకృష్ణ ,జర్పుల బిక్కులాల్,భూక్య శ్రీనివాస్, జర్పుల ఉపేందర్,గోవింద్,గుగులోత్ విష్ణు,ఇస్లావ త్ శంకర్,కేళోత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

"యువ ఆపద మిత్ర" పథకం ద్వారా యువతకు విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

- శిక్షణ పొందిన యువతకు ధ్రువపత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మన తెలంగాణ/భద్రాద్రి కొత్తగూడెం:చాతకొండలోని 6వ బెటాలియన్ ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఆపద మిత్ర పథకం–డిజాస్టర్ మేనేజ్మెంట్ 1వ బ్యాచ్ శిక్షణ ముగింపు సందర్భంగా వాలిడేషన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించరు.ఈ కార్యక్రమనికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా టీజీఎస్పీ 6వ బెటాలియన్ పోలీసు అధికారులు పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి వాలిడేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 16 నుండి 22 వరకు నిర్వహించిన ఈ శిక్షణలో యువతకు విపత్తుల సమయంలో చేపట్టాల్సిన సహాయక చర్యలు,ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం,అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స,రక్షణ చర్యలు,ప్రమాదాల సమయంలో అప్రమత్తత,విపత్తు నిర్వహణ తదితర అంశాలపై ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రాయోగిక సైద్ధాంతిక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ప్రకృతి వైపరీత్యాలు,వరదలు,అగ్ని ప్రమాదాలు,ఇతర అత్యవసర పరిస్థితుల్లో శిక్షణ పొందిన యువకులు ప్రజలకు తక్షణ సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించాలన్నారు.విపత్తు సంభవించిన సమయంలో భయాందోళనలకు గురికాకుండా,శిక్షణలో నేర్చుకున్న రక్షణ పద్ధతులను సమర్థవంతంగా ఉపయోగించి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పోలీసు,ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి సమన్వయంతో పని చేయాలని,విపత్తు నిర్వహణలో స్వచ్ఛందంగా సేవలందించే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.అనంతరం ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వద్ద శిక్షణ పూర్తి చేసుకున్న యువ ఆపద మిత్రలకు శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారు.శిక్షణలో పాల్గొన్న యువతను అభినందించి,భవిష్యత్తులో విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో 6వ బెటాలియన్ అధికారులు,ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది,పోలీస్ అధికారులు,సిబ్బంది శిక్షణ పొందిన యువతి,యువకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాన్ని నిర్వహించాలి

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్

మన తెలంగాణ /భద్రాచలం: భద్రాచలం పట్టణంలో వినాయక చవితి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను మంగళవారం భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వినాయక చవితి పండుగ సమయంలో ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే వినాయక చవితి వేడుకలను ప్రజలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, వినాయక చవితి నిమజ్జనంలో ప్రజలు మద్యం (ఆల్కహాల్) సేవించి ఊరేగింపులో పాల్గొనవద్దని, అలాగే వినాయక చవితి నిమజ్జనం ఊరేగింపులో ఎవరు కూడా DJ లు పెట్టవద్దని, ప్రజలు అందరు కూడా పోలీస్ వారికి సహకరించాలని ఈ సందర్భంగా భద్రాచలం ASP. యం. అరుణ్ కుమార్ తెలిపినారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

వ్యక్తికి గాయాలు

మనతెలంగాణ/ దుమ్ముగూడెం : మండలంలోని నర్సాపురం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. చర్ల నుంచి భద్రాచలం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సోడి చలపతి (39) ని ఎదురుగా వేగంగా వస్తున్న ఇసుక లారీ ఢీకొట్టింది ఈ ప్రమాదంలో చలపతికి కుడిచేతికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గమనించి క్షతగాత్రుడిని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

మన తెలంగాణ/జూలూరుపాడు:మండలంలోని వెంగన్నపాలెం గ్రామంలో ఇంద్రపల్లి హరిణి (18) దళిత యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది.తన ఇంటి ఆవరణలోనే గాయాలతో మృతదేహం పడి ఉన్న క్రమంలో స్తనీకులు పోలీసులకు సమాచారం అందిచారు.యువతి ఖమ్మంలో నర్సింగ్ చదువుతునట్లు సమాచారం.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

డిమాండ్ నోటీస్
ఎడెల్వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్ : ఎడెల్వైస్ హౌస్, ఆఫ్ సి.ఎస్.టి రోడ్, కలిన, ముంబయి - 400098
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద.

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) పేరు/ రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	ట్రస్ట్ యొక్క అసైనర్ & వివరాలు
3	1. చంద్రగిరి బాషా ("రుణగ్రహీత") 2. చంద్రగిరి [illegible] ("సహ-రుణగ్రహీత") LAN- 0230SBML00717	03.09.2026 మరియు రూ. 22,82,350.44/-	EARC TRUST SC 502 మరియు [illegible]
9	1. [illegible] ("రుణగ్రహీత") 2. [illegible] ("సహ-రుణగ్రహీత") LAN:- AKHAMM0124448	09.09.2026 మరియు రూ. 17,51,965.84/-	EARC TRUST SC 508 మరియు [illegible]

[illegible] 2577/2022, తేది: 01.10.2022 లో మరింత స్పష్టంగా తెలుపబడినది.)

[illegible]

ప్రదేశం: తెలంగాణ
తేది: 23.09.2026
సం/- అధీకృత అధికారి
ఎడెల్వైస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరఫున
Edelweiss

equitas
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (పూర్వపు ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
నమోదిత కార్యాలయం: నెం. 769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా శాలై, చెన్నై, టి.ఎన్ -600 002.
ఫోన్ నెం. 044-42995000, 044-42995050.
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం 4-ఎ (రూల్ 8(6) నిబంధన చూడుము) - స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

[illegible]

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేరు & చిరునామా	తెలిసిన బాకీలు రుణభారాలు ఏవైనా ఉంటే వాటితో స్థిరాస్తుల వివరణ	రిజర్వు ధర, బయానా ధర & బిడ్డు పెంపుదల ధర	ఇ-వేలం తేది మరియు సమయం	రుణం/ మొత్తం బకాయిలు
[illegible]	[illegible]	రూ.1333000 రూ. 133300 రూ. 10,000	27-10-2026 న ఉ.11.00 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు	రుణ ఖాతా నెం. SEKHMAM0435982 / 600000002924 తేది : 15.05.2026 నాటికి [illegible] రూ. 10,44,418/- తేది: 16.05.2026 నుండి [illegible] (14.09.2026 నాటికి [illegible] మొత్తం : రూ. 11,55,[illegible]/-)

[illegible] 8125812074, [illegible] 7386341500
[illegible] 200000807725 [illegible] IFSC [illegible] ESFB0001001, [illegible] 600117 [illegible] NEFT/RTGS/DD [illegible] (EMD) [illegible] తేది: 26.10.2026 [illegible]
[illegible] www.Equitasbank.in & https://www.bankeauctions.com [illegible]
తేది: 23.09.2026, ప్రదేశం: తెలంగాణ
అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్